## పండుగ వాతావరణం తలపించేలా

# సింగరేణి డే వేడుకలు

- ప్రతి ఇంటిని పచ్చని తోరణాలు, అందమైన రంగ వల్లులతో అలంకరించేలా చూడాలి
- జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె.బసవయ్య
- సేవా సభ్యులతో ప్రత్యేక సమావేశం



**శామ్, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా నందు ఈ నెల 23న జరిగే సింగరేణి దినోత్సవ వేడుకల్లో కార్పొరేట్ ఏరియా సేవా సభ్యులు ప్రత్యేకతను చాటాలని, పండుగ వాతావరణం తలపించేలా ప్రతి ఇంటిని పచ్చని తోరణాలు, అందమైన రంగ వల్లులతో అలంకరించేలా చూడాలని జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె.బసవయ్య అన్నారు. శుక్రవారం ఆయన తన ఛాంబర్ నందు సేవా సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సింగరేణి



దినోత్సవం సందర్భంగా ఈ నెల 19న సోమవారం సిఈఆర్ క్లబ్ నందు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సేవా సభ్యులు అన్నింటా కీలక భూమిక పోషించాలని, సేవా స్టాలును ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సేవా సభ్యులు, మహిళలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ కె.శ్రీనివాసరావు, సీనియర్ పిఓలు గట్టు స్వామి, సుశీల్ కుమార్, శివ కుమార్, సేవ సెక్రెటరీ మునీలా, పిఏ వరప్రసాద్, సాయికృష్ణ, ఎస్ఎస్ఎస్ సమన్వయకర్త శ్రీ షరీఫ్, పుష్పా, సుజాత, రాజేశ్వరి, అరుణ కుమారి, వహీదా, ఇతర సేవా సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి రిటైర్డ్ ఏఎస్ఐ

- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ సమక్షంలో చేరిక
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎడవల్లి
- సామాన్యులకు సైతం చేయూతనిచ్చేది కాంగ్రెస్ పార్టీనే
- త్వరలో నియోజకవర్గంలో భారీ చేరికలు
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ




**శామ్, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ సమక్షంలో రిటైర్డ్ పోలీస్ శాఖ ఏఎస్ఐ బత్తుల వెంకటేశ్వర రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ బత్తుల వెంకటేశ్వర రావు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం నిరంకుశ పాలనను ప్రజలు అసహ్యించు కుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్, నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యుల ఆరచాకాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో ప్రజలు పెద్దయెత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తమ సమస్యలు తీరుతాయని ప్రతి ఒక్కరూ అను కుంటున్నారని, ప్రజలను అమాయకులను చేసి రాష్ట్రాన్ని తెరాసా ప్రభుత్వం దోచుకుంటున్నదన్నారు. అలాగే పార్టీలో చేరిన బత్తుల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఎడవల్లి కృష్ణ నాయకత్వంలో కలిసి పార్టీ పటిష్టతకు తోడ్పడ తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ నూకల రంగారావు, ఐఎన్‌టియూసీ నాయకులు జలీల్, సీనియర్ నాయకులు కొండం వెంకన్న గౌడ్, ధర్మసోత్ సేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## సేవా సభ్యులకు ఆటల పోటీలు

**శామ్, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

డిసెంబర్ 23న నిర్వహించబడుతున్న సింగరేణి దినోత్సవం పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియాలో జిఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు, ఎస్ ఓ టు జిఎం. ఆర్ నారాయణ రావు పర్యవేక్షణలో ఈరోజు ఉదయం ములుగుగూడెం సేవా సభ్యులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగుగూడెం సేవా సభ్యులు చాలా ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సీనియర్ పిఓ సుధాకర్, పాల్గొన్నారు. కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి మహిళా ఉద్యోగులకు జీఎం కార్యాలయంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగస్తులు చాలా ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజశేఖర్ డిజిఎం ఫైనాన్స్, టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సి ఎం ఓ ఐ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పిఓలు సుధాకర్, శ్రావణ్, పివికె సంక్షేమ అధికారి అజయ్, పిట్ సెక్రటరీలు శేఖర్, రాజయ్య, ఎస్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ సాగర్, రాజశేఖర్ శ్రీనివాసరెడ్డి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.





## వర్క్‌షాప్ ఉద్యోగులను కలిసిన యం.డి.రజాక్

**శామ్, డిసెంబర్16(కెరటం ప్రతినిధి)**

ఏరియా వర్క్ షాప్ (హెచ్.ఓ.డి), టి.శ్రీకాంత్‌ను శుక్రవారం టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ యం.డి.రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఉద్యోగులు వారికున్న సమస్యలను రజాక్‌కు చెప్పడం జరిగింది. ముఖ్యంగా టెక్నీషియన్స్, ఫిట్టర్స్, ఎలక్ట్రిషన్స్, హెల్పర్స్, పంపు సెక్షన్, ఫ్యాబ్రికేషన్ సెక్షన్లలో ప్లేడేలు ఇవ్వ వలసిందగా వారు అడిగారు. జేవిఆర్ఓసి బ్రేక్ డౌన్ వర్క్స్, బంకర్లు, గేర్ బాక్సలు, కట్టర్ డ్రమ్ములు, పంపులు, ఎంతో నైపుణ్యతో రిపేరింగ్ చేసి ఇవ్వడం జరుగుతుంది కావున ప్లేడేలు ఇవ్వాల్సిందిగా వారు కోరారు. రజాక్ పైన పేర్కొన్న సమస్యలపై హెచ్.ఓ.డితో మాట్లాడారు. వారు సానుకూలంగా స్పందించి త్వరలో ప్లేడేలు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష, వై.ఈశ్వర రావు, రూపట్ కుమార్, కె.వి.రెడ్డి, ఐమన్స్, పి.ఆర్సి.రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, సామ్యూల్ సుధాకర్, బాబుదిన్,పద్మావతి, బి.గోపాల్, బిళ్ళ కృష్ణారావు, కే.సత్యనారాయణ, టిఆర్ఎస్ రాజు, మంద శ్రీనివాస్, కనకయ్య, రాజయ్య, శ్రీహరి,కొప్పుల కుమార్, కల్లేపల్లి లింగయ్య, నరేందర్, రజిత, వాసంతిక, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.